నేడు మహాయాగం

మంచిర్యాల అర్బన్, జనవరి 19 : అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠను పురస్కరించుకొని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్ రావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆధ్వర్యంలో మహాయాగం నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, కౌన్సిలర్ రావుల ఉప్పలయ్య అన్నాడు. శుక్ర వారం ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి తిరుపతి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తూముల నరేశ్‌తో కలిసి ఆయన మాట్లాడారు. 20న శ్రీ విశ్వనాథ ఆలయం నుంచి శోభాయాత్ర జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానం వరకు ఉంటుందని తెలిపారు.

సమస్య పరిష్కరించాలి

భీమారం, జనవరి 19 : ఎగువ ప్రాంతం నుంచి ఇండ్ల చుట్టూ మురుగునీరు వచ్చి చేరి ఇబ్బంది పడుతున్నామని రెడ్డి వాడ కాలనీవాసులు పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు సప్పందించి సమ స్య పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో ఆవుల నరేశ్ యాదవ్, గుగులోత్ రాజు, భూక్యా శ్రీనివాస్, పాల్య శివనాయక్, గుండారాపు, రాజు, భూ క్యా ఈశ్వర్ నాయక్, తమ్మనవేణి శంకరి, పుట్ట చంద్రయ్య తదితరులున్నారు.

వ్యర్థాలను తొలగించాలి

భీమారం, జనవరి 19 : మండల కేంద్రంలో ఉన్న ఊర చెరువులో వ్యర్థాలు వేయకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ.. శుక్రవారం ఎంపీడీవో శ్రీనివాస్‌కు కాంగ్రెస్ నాయకులు, స్థానిక యువకులు వినతి పత్రం అందజేశారు.

మాజీ ఎంపీపీ వర్ధంతి

చెన్నూర్, జనవరి 19: చెన్నూర్ పట్టణంలో మాజీ ఎంపీపీ మైదం సత్యనారాయణ వర్ధంతిని శుక్రవారం కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సాయి అన్న పూర్ణ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-319415-All
EDUCATION
★Admissions: రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, M.Tech, D-Pharma, B.Pharma, B.Sc. (Agri.), B.Sc. (Nursing), B.Ed, B.Ped, MBA, MCA. Eligible for all Jobs. Ph: 8866977112, 339.
NT-319803-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
GST 5% వర్తించును
సంప్రదించండి: 91827 77676, 91827 77679
91827 77671, 91827 77677

కడెం ప్రాజెక్టుకు మరమ్మతులు చేపడుతాం

- చివరి ఆయకట్టు వరకూ నీరందిస్తాం
- జన్నారం మండల పరిషత్ సమావేశంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

జన్నారం, జనవరి 19 : కడెం ప్రాజెక్ట్‌కు మరమ్మతులు చేపట్టి, రీ డిజైనింగ్ చేసి నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచి చివరి ఆయకట్టు వరకు నీరందిస్తామని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ పేర్కొన్నారు. శుక్రవారం జన్నారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మాదాడి సరోజన అధ్యక్ష తన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రజల పక్షాన ఉంటూ సమస్యలు పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలోని లబ్ధిదారులందరికీ అందేలా చూడాలన్నారు. బెల్ట్‌షాపులు, నాటుసారా

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొజ్జుపటేల్

తయారీ కేంద్రాలను నిర్మూలించాలని ఎక్సైజ్ ఎస్ఐ మౌనికను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఎర్ర చంద్రశే ఖర్,వైస్ ఎంపీపీ సుతారి వినయ్, కో ఆప్షన్ సభ్యుడు మున్వర్‌అలీఖాన్, ఎంపీటీసీలు మహ్మద్ రియాజొద్దీన్, కొంతం శంకరయ్య, జాడి గంగాధర్, ఎంపీడీవో అరుణారాణి, ఎంఈవో విజయ్‌కుమార్, రేంజ్ ఆఫీసర్ హఫిసొద్దీన్, భవ్యశ్రీ, మౌనిక ఏవో సంగీత, డీఈ వెంకటేశ్, సీడీపీవో రేష్మ, డాక్టర్ ఉమశ్రీ, ఉద్యానవన శాఖ అధికారి సహజ సర్పంచ్‌లు ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

పులి లేని చోట టైగర్ జోన్ ఎందుకు ?

- రేండ్లగూడ సర్పంచ్ నెమలికొండ ఆశారాజ్

టైగర్ జోన్‌ను ఎత్తివేయాలని కోరుతున్న సర్పంచ్ ఆశారాజ్

జన్నారం, జనవరి 19 : కవ్వాల్ టైగర్ జోన్‌ను ఎత్తివేయాలని రేండ్లగూడ సర్పంచ్ నెమలికొండ ఆశారాజ్ మండల పరిషత్ సమావేశంలో డిమాండ్ చేశారు. పులి లేని చోట, ఈ ప్రాంత ప్రజల అభిప్రాయాలు తీసుకోకుండా ఎందుకు టైగర్ జోన్ ఏర్పాటు చేశారని, కోట్లాది రూపాయలను వృథా చేయడం ఎందుకని రేంజ్ ఆఫీసర్ హఫీసొద్దీన్‌ను ప్రశ్నించారు. వెంటనే టైగర్ జోన్‌ను ఎత్తివేయాలని ఎమ్మెల్యే బొజ్జు పటేట్ దృష్టికి తీసుకెళ్లారు.

మానవతా కేంద్రం ప్రారంభం

కోటపల్లి, జనవరి 19 : కోటపల్లి మండలంలోని భావనపల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణలో పాఠశాల హెచ్ఎం బొలిశెట్టి బుచ్చన్న ఏర్పాటు చేసిన మానవతా కేంద్రాన్ని ఎంఈవో తిరుపతి రెడ్డి ప్రారంభించారు. పేదల సహాయార్థం పాత దుస్తులు, వస్తువులు ఈ కేంద్రంలో ఉంచుతామని, అవసరం ఉన్నవారు తీసుకెళ్లవచ్చని ఎంఈవో తెలిపారు. కేంద్రాన్ని ఏర్పాటు చేయడంపై హెచ్ఎం బుచ్చన్నను అభినందించారు. ఈ

మానవతా కేంద్రాన్ని ఏర్పాటు చేసిన అధికారులు

కార్యక్రమంలో మండల నోడల్ అధికారి మొగిలి, సీఆర్పీ సంపత్ పాల్గొన్నారు.

పరీక్షలపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

భూసార పరీక్షలపై అవగాహన

జైపూర్, జనవరి 19: మండలంలోని మిట్టపల్లి గ్రామంలో శుక్రవారం వ్యవసాయాధికారులు రైతులకు భూసార పరీక్షలపై అవగాహన కల్పించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం, పొలాస, వ్యవసాయ శాఖ జైపూర్ ఆధ్వర్యంలో కళాశాల ప్రతినిధి ముత్యం తిరుపతి, స్థానిక ఏఈవో కొమురయ్య వ్యవసాయ క్షేత్రానికి వెళ్లి వివరించారు. మూడు పంటలకోసారి తప్పనిసరిగా మట్టి పరీక్ష చేయించాలన్నారు. నత్రజని, భాస్వరం, పొటాష్ తో పాటు సూక్ష్మ పోషకాల లభ్యతతో పాటు ఉదజని సూచిక, లవణ సాంద్రత, సేంద్రియ కర్బన శాతం మొదలగు వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు. వాటి ఆధారంగా ఎరువులు వాడితో అధిక దిగుబడి సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షుడు గోదరి రమాదేవి, సర్పంచ్ కుంటాల సౌజన్య, ఉపసర్పంచ్ మధునయ్య రైతులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

దండేపల్లి, జనవరి19: పెండింగ్‌లో ఉన్న బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలని పీఆర్టీయూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పార్వతి సత్యనారాయణ అన్నారు. దండేపల్లి మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడల్ స్కూల్, ఎయిడెడ్ పాఠశాల, కేజీబీవీలలో పని చేసే ఉపాధ్యాయులు, సిబ్బంది సమస్యలు పరిష్కరించాలలన్నారు. అనంతరం 2024 క్యాలెండర్ విడుదల చేశారు.సమగ్ర శిక్ష ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ ఇప్పించాలని కోరుతూ సీఆర్పీలు వినతిపత్రం అందించారు.దండేపల్లి మండల నోడల్ అధికారిగా పనిచేసి బదిలీపై వెళ్లిన సత్యనారాయణను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ధరణికోట వేణుగోపాల్, సూరినేని గంగాధర్, రాష్ట్ర అసోసియేట్

మాట్లాడుతున్న పీఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ

అధ్యక్షుడు కొత్త సురేశ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంగర్ష్ రాజేశ్వర్‌రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు రామ్మోహన్‌రావు, శ్రీనివాస్, మండల అధ్యక్ష, కార్యదర్శులు ఇప్ప రవి, పానుగంటి లక్ష్మణ్, బైరి రామన్న, తదితరులు ఉన్నారు.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

కోటపల్లి, జనవరి 19 : కోటపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పీఆర్టీయూ క్యాలెండర్‌ను కాంప్లెక్స్ హెచ్ఎం కృష్ణమూర్తి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ తెలంగాణ మండల అధ్యక్షుడు బొలిశెట్టి బుచన్న, కస్తూర్బా గాంధీ స్పెషల్ ఆఫీసర్ హరిత, పీఆర్పీ సంపత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాలకవర్గానికి సన్మానం

కాసిపేట, జనవరి 19 : సోమగూడెం గ్రామ పంచాయతీ పాలక వర్గ పదవి కాలం ఈ నెలతో పూర్తి కానుండడంతో ఐదేళ్ల పరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా సోమగూడెం సర్పంచ్ ప్రమీలాగౌడ్ అధ్యక్షతన పాలకవర్గ సమావేశం నిర్వహించారు. సర్పంచ్ ప్రమీలాగౌడ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, కార్యదర్శి, కోఆప్షన్ సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆరెపల్లి ప్రవీణ్, వార్డు సభ్యులు శైలజ, సల్మా, జాడి ప్రమీలా, బత్తుల విజయ, కనవేణి రాధ, కొరికొప్పుల రమా, పెసరి రాజేశం, చిప్పకుర్తి తిరుపతి, ఉస్కమల్ల వివేక్, చీమల శ్రీనివాస్, పిండి సారయ్య, కార్యదర్శి రాజలింగు పాల్గొన్నారు.

రేపు తెలంగాణ కళాకారుడు దప్ప సమ్మయ్య సంతాప సభ

సీసీసీ నస్పూర్, జనవరి 19: ఈ నెల 21న ఆదివారం నస్పూర్‌కాలనీ సింగరేణి సేవా భవన్ ఆవరణలో కోటపల్లి మండలం కొల్లూరి గ్రామానికి చెందిన తెలంగాణ కళాకారుడు శ్రీరాముల సమ్మయ్య సంతాప సభను నిర్వహిస్తున్నట్లు సభ నిర్వాహకులు, సీనియర్ కళాకారుడు రేగుంట చంద్రశేఖర్ తెలిపారు. ఈ సభకు ప్రొఫెసర్ ఖాసీం, ధూంధాం వ్యవస్థాపకుడు అంతడుపుల నాగరాజు, సినీగేయ రచయిత మిట్టపల్లి సురేందర్, తదితరులు హాజరవుతున్నారని, ఉమ్మడి జిల్లాలోని కళాకారులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో కళాకారులు మామిండ్ల లక్ష్మణ్, రాకం సంతోష్, కొప్పర్తి సురేందర్, గడ్డం రమేశ్, వెల్తూరి పోశం, కొప్పర్తి రవీందర్, కొండపర్తి సది, కొప్పర్తి సురేందర్, గజెల్లి రాయలింగు, పాల్గొన్నారు.

మండల సర్వసభ్య సమావేశం

కాసిపేట, జనవరి 19 : కాసిపేట మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ రొడ్డ లక్ష్మి అధ్యక్షతన నిర్వహించగా ఎంపీడీవో ఎంఏ అలీం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయా శాఖలకు సంబంధించి అధికారులు ప్రగతి నివేదికను వివరించారు. తాటిగూడలో ఐకేపీ లోన్ల విషయంలో సర్పంచ్ ముత్యాల స్వప్న ప్రశ్నించగా పరిష్కారానికి అధికారులు హామీ ఇచ్చారు. గ్రామ సభలకు సిబ్బంది రావడం లేదని, హాజరు కావాలని సూచించారు. కోనూర్‌లో సమస్యలపై సర్పంచ్ అప్పని స్వరూప ప్రశ్నించారు. పత్తి కొనుగోలుకు సంబంధించి రైతులకు రావాల్సిన చెల్లింపులపై వ్యవసాయాధికారులను ప్రశ్నించారు. ఈజీఎస్ బిల్లులు చెల్లింపులో జాప్యంపై సర్పంచ్ సపాట్ శంకర్ అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. కాసిపేట మండల పరిషత్‌లో విధులు నిర్వహించాల్సిన సీనియర్ అసిస్టెంట్ మంచిర్యాలలో విధులు నిర్వహించడం సరి కాదని సర్పంచ్ వేముల కృష్ణ

సమావేశంలో ప్రశ్నిస్తున్న సర్పంచ్ సపాట్ శంకర్

ప్రశ్నించారు. ఆయనకు సభ్యులందరూ మద్దతు తెలిపారు. పశు వైద్యాధికారి వచ్చే విధంగా చూడాలని జడ్పీటీసీ పల్లె చంద్రయ్య పేర్కొన్నారు. దీంతో పాటు పలు అంశాలపై సభ్యులు ప్రశ్నించగా అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పల్లె చంద్రయ్య, వైస్ ఎంపీపీ పూస్కూరి విక్రంరావు, ఎంపీటీసీలు కొండబత్తుల రాంచందర్, పార్వతి మల్లేశ్, చంద్రమౌళి, మెరుగు పద్మ, కో ఆప్షన్ సిరాజ్‌ఖాన్, సర్పంచులు దరావత్ దేవి, రాంటెంకి శ్రీనివాస్, దుస్స విజయ, భూక్య సునీత, సంపత్ నాయక్, మక్కల శ్రీనివాస్, డీటీ మానిక్ రావు, ఎంఈవో వాసాల ప్రభాకర్, సీడీపీవో ఉమాదేవి, ఏవో వందన, ఎంపీవో నాగరాజు తదితరులున్నారు.

తప్పులు లేని ఓటర్ జాబితా తయారు చేయాలి

భీమారం, జనవరి 19 : తప్పులు లేని ఓటర్ జాబితాను తయారు చేయాలని. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకునేలా చూడాలని తహసీల్దార్ బత్తుల విశ్వంబర్ సూచించారు. భీమారంలోని స్థానిక తహసీల్ కార్యాలయంలో శుక్రవారం 126 నుంచి 142 వరకు ఉన్న బీఎల్వోలతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఓటర్లు తప్పులు సరిచేసుకోవాలని, నియోజకవర్గంలో ఉన్న పోలింగ్ కేంద్రం నుంచి మరో కేంద్రానికి మార్చుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీటీ కృష్ణ, ఎంఆర్ఐ మల్యాల స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఓటర్ జాబితా సవరణ

బెల్లంపల్లి, జనవరి19: భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ జాబితాలో సవరణలు, ఓటర్‌గా నమోదు చేసుకోవడానికి రెండు రోజుల పాటు ప్రత్యేక శిబిరం నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ బిట్ల సుధాకర్ తెలిపారు. బెల్లంపల్లి పట్టణంలోని సంబంధిత పోలింగ్ కేంద్రాల్లో ఈ నెల 20, 21 తేదీల్లో బూత్ లెవల్ అధికారులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ఓటరు నమోదు, జాబితాలో పేరు, చిరునామా సవరణలు, ఇతర పోలింగ్ కేంద్రానికి మార్పు, శాసన సభ నియోజకవర్గానికి మార్చేందుకు దరఖాస్తులను స్వీకరిస్తారని పేర్కొన్నారు.

ఒకటి కంటే ఎక్కువ చోట ఓటు ఉంటే నేరం

చెన్నూర్, జనవరి 19: ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటు కలిగి ఉంటే నేరమని ఎన్నికల నాయబ్ తహసీల్దార్ లక్ష్మీనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటరుగా నమోదై ఉంటే ఫారం-7 ఉపయోగించి నివాసం ఉండని చోటు నుంచి ఓటు తొలగించాలని సూచించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో బూత్ స్థాయి అధి కారులు ఈ నెల 20, 21 తేదీల్లో అందుబాటులో ఉంటారని తెలిపారు.

నిత్యావసర సరుకులు, దుస్తులు అందజేత

సరుకులు అందజేస్తున్న బెటాలియన్ కమాండెంట్ భాషా, సిబ్బంది

మంచిర్యాల అర్బన్, జనవరి 19 : పట్టణంలోని తిలక్ నగర్‌లోని అమృత హస్తం వెల్ఫేర్ సొసైటీ దివ్యాంగుల, వయోవృద్ధుల పునరావాస కేంద్రంలో శుక్ర వారం గుడిపేట బెటాలియన్ కమాండెంట్, సిబ్బంది నెలకు సరిపడా నిత్యావసర సరుకులు, పిల్లలకు నోట్ బుక్కులు, దుస్తులు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఎస్పీ 13వ బెటాలియన్ కమాండెంట్ జమీల్ భాషా, అసిస్టెంట్ కమాండెంట్ శరత్ కుమార్, ఆర్ఐలు అప్పాల శ్రీనివాస్, సురేశ్, ఆర్ఎస్ఐలు, బెటాలియన్ సిబ్బంది, ఆశ్రమ నిర్వాహకులు రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

నేటితో ముగియనున్న గడువు

మంచిర్యాల అర్బన్, జనవరి 19 : 2024-25 విద్యా సంవత్సరానికి టీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్, టీటీడబ్ల్యూఆర్‌ఈఐఎస్, ఎంజేపీటీబీసీడబ్ల్యూఆర్‌ఈఐఎస్, టీఆర్‌ఈఐ సొసైటీల్లో ఐదవ తరగతిలో ప్రవేశాల కోసం నిర్వహించే వీజీసెట్-2024లో దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 20వ తేదీతో గడువు ముగుస్తుందని మహాత్మా జ్యోతిబాపూలే జిల్లా కన్వీనర్ సేరు శ్రీధర్ తెలిపారు. ఆన్ లైన్(http://tgcet.cgg.gov.in లేదా http://tswreis.ac.in లేదా http://mjptbcwreis.telangana.in లేదా http://tgtwgurujulam.telangana.gov.in)లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

22న మాంసం దుకాణాలు బంద్

బెల్లంపల్లి, జనవరి 19: అయోధ్యలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఈ నెల 22న బెల్లంపల్లి పట్టణంలోని కోడి, గొర్రె, చేప, మేక మాంసపు దుకాణాలు మూసి ఉంచాలని మున్సిపల్ కమిషనర్ భుజంగరావు తెలిపారు. మాంసపు విక్రయదారులందరూ దీని కి సహకరించాలని కోరారు. లేదంటే మున్సిపల్ చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడమే కాకుండా లైసెన్స్‌లను రద్దు చేస్తామని హెచ్చరించారు.

రేషన్ బియ్యం పట్టివేత

కన్నెపల్లి, జనవరి 19 : మండలంలోని రెబ్బెన గ్రామం వద్ద శుక్రవారం తెల్లవారు జామున అక్రమంగా బొలేరో వాహనంలో తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్ఐ నరేశ్ తెలిపారు. ఎస్ఐ మాట్లాడుతూ తమకు అందిన సమాచారం మేరకు తనిఖీ చేస్తుండగా బొలేరో వాహనంలో ముత్తాపూర్‌కు చెందిన వెంకటేశ్, కన్నెపల్లికి చెందిన బండ గణేశ్ రేషన్ బియ్యం తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు. రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని, వాహనాన్ని సీజ్ చేసి ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఉపాధ్యాయులకు సన్మానం

దండేపల్లి, జనవరి19: దండేపల్లి మండలంలోని వెల్గనూర్ జడ్పీ ఉన్నత పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన హెచ్ఎం గాయత్రి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఆర్.రవి, కృష్ణను శుక్రవారం సహా ఉపాధ్యాయులు సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం విజయలక్ష్మి, సర్పంచ్ బిల్లకూరి శంకరయ్య, ఉపసర్పంచ్ కాంద్రపు లక్ష్మణ్, ఎంపీటీసీ మల్లవ్వ, ఎస్ఎంసీ చైర్మన్ విజయ, పాఠశాల సిబ్బంది ఉన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

నెన్నెల, జనవరి 19 : జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు మండలంలోని మైలారం జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని గంట వైష్ణవి ఎంపిక అయినట్లు హెచ్ఎం చంద్రశేఖర్ రెడ్డి, పీఈటీ సాంబమూర్తి తెలిపారు. జనగామ జిల్లా ధర్మకంచ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ అండర్ 14 రాష్ట్రస్థాయి బాలిల కబడ్డీ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి క్రీడాపోటీలకు ఎంపికైనట్లు వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కడప జిల్లాలో ఈ నెల 28 నుంచి జరగనున్న జాతీయ స్థాయి కబడ్డీ పోటీలలో వైష్ణవి పాల్గొంటుందని వివరించారు. వైష్ణవిని ఎస్ఎంసీ చైర్మన్ తాడూరి భాస్కర్, ఉపాధ్యాయులు అభినందించారు.

వైష్ణవిని అభినందిస్తున్న హెచ్ఎం, పీఈటీ

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

చెన్నూర్ రూరల్, జనవరి 19: చెన్నూర్ మండలంలో ప్రతి గ్రామపంచాయతీలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సెక్రటరీలకు పలు సూచనలను అందించారు. నర్సరీల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ఇంటి పన్నులు 100 శాతం వసూలు చేయాలని సూచించారు. ఆయన వెంట ఈజీఎస్ ఏపీవో గంగా భవానీ ఉన్నారు.

18 ఏళ్లు నిండినవారికి ప్యాకేజీ, ప్లాట్ ఇవ్వాలి

కాసిపేట, జనవరి 19 : కాసిపేట మండలంలోని దుబ్బగూడెం గ్రామం కల్యాణిఖని ఓపెన్ కాస్ట్‌లో ముంపునకు గురవుతుండగా పరిహారం విషయంలో 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ, ప్లాట్ ఇవ్వాలని కోరుతూ బెల్లంపల్లిలో ఆర్డీవోకు కాంగ్రెస్ కాసిపేట మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్ వినతిపత్రం అందించారు. దుబ్బగూడెం గ్రామంలో 2021 డిసెంబర్ నాటికి 18 ఏళ్లు నిండిన వారికి మాత్రమే పరిహారం ప్రకటించారని, దీంతో ఇటీవల 18 ఏళ్లు నిండిన వారు నష్టపోతారని, 2023 నాటికి 18 ఏళ్లు నిండిన వారిని పరిధిలోకి తీసుకొని ప్యాకేజీతో పాటు ప్లాట్ అందించాలని కోరారు.

ఉమ్మడి ప్రవేశ పరీక్షను సద్వినియోగం చేసుకోవాలి

బెల్లంపల్లిరూరల్, జనవరి 19: సాంఘిక సంక్షేమ, వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధారణ గురుకులాల్లో 2024-25 విద్యాసంవత్సరానికి గానూ 5 వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం (సీవోఈ)లలో నిర్వహించనున్న ఉమ్మడి ప్రవేశపరీక్ష దరఖాస్తుల స్వీకరణ గడువు ఈ నెల 20 తో ముగుస్తుందని బెల్లంపల్లి బాలికల సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ సందనరాజ స్వరూప శుక్రవారం తెలిపారు. చివరి రోజు అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థినీ, విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

జిల్లా స్థాయి విజ్ఞాన మేళా

మంచిర్యాల అర్బన్, జనవరి 19 : జిల్లా స్థాయి విజ్ఞాన మేళాను శుక్రవారం ఆన్‌లైన్ ద్వారా నిర్వహించినట్లు డీఈవో యాదయ్య తెలిపారు. 116 ప్రాజెక్టులను విద్యార్థులు ప్రదర్శించగా, అత్యుత్తమమైన వాటిని ఎంపిక చేసినట్లు వివరించారు. వీటిని ఈ నెల జనవరి 23, 24 తేదీల్లో రాష్ట్రస్థాయి విజ్ఞానమేళాకు పంపనున్నట్లు తెలిపారు. బోధనాభ్యాసన పరికరాల విభాగంలో గంప శ్రీనివాస్ ఎంపిక కాగా. సెమినార్ విభాగంలో ఆదర్శ పాఠశాల విద్యార్థిని ఎం వర్షిత ఎంపికైనట్లు తెలిపారు.

శ్రీరామ దీక్షల స్వీకరణ

దండేపల్లి, జనవరి19: ఈ నెల 22న అయోధ్యలో నిర్వహించనున్న బాలరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠలో భాగంగా మండలంలోని మామిడిపల్లిలో భక్తులు శ్రీరామదీక్షను స్వీకరించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఎంబడి సురేందర్, గడ్డం అంజన్న, కందుల శంకరయ్య, గటికే సాంబయ్య, ధనిశెట్టి చింటు, కొత్తపెల్లి మల్లేశ్, పెగ్గ నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

అటవీ చట్టాలను ఉల్లంఘించవద్దు

గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న డిప్యూటీ రేంజర్ ఆఫీసర్ ప్రవీణ్

కాసిపేట, జనవరి 19 : అటవీ చట్టాలను ఉల్లంఘించి నేరాలకు పాల్పడే వారికి కఠిన శిక్షలు తప్పవని డిప్యూటీ ఫారెస్ట్ రేంజర్ ప్రవీణ్ నాయక్ హెచ్చరించారు. శుక్రవారం కాసిపేట మండలంలోని గురువాపూర్‌లో అటవీ శాఖ ఆధ్వర్యంలో అటవీ, వన్య ప్రాణుల సంరక్షణ, అడవిలో అగ్ని ప్రమాదాలు, నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్ సురేశ్, గ్రామ పటేల్ భీము, గ్రామస్తులు పాల్గొన్నారు.

సింగరేణి

రోజువారీగా ఓబీ లక్ష్యాలు సాధించాలి

- డైరెక్టర్ వెంకటేశ్వర్‌రెడ్డి

క్వారీలో పనిస్థలాలు పరిశీలిస్తున్న డైరెక్టర్ వెంకటేశ్వర్‌రెడ్డి

శ్రీరాంపూర్, జనవరి 19 : శ్రీరాంపూర్ ఓసీపీలో రోజువారి ఓవర్‌బర్డెన్(ఓబీ) తొలగింపు లక్ష్యాలు సాధించాలని డైరెక్టర్ ప్రాజెక్టులు అండ్ ప్లానింగ్ (పీపీ) జీ వెంకటేశ్వర్‌రెడ్డి ఓబీ కాంట్రాక్టర్లను, అధికారులను ఆదేశించారు. శుక్రవారం శ్రీరాంపూర్ ఓసీపీలోకి డైరెక్టర్ దిగి క్వారీలోని ఓబీ తొలగింపు పనిస్థలాలు సందర్శించి పరిశీలించారు. జీవీఆర్, సీఆర్ఆర్ కాంట్రాక్టు